

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

26 డిసెంబర్ 2025 పేజీలు : 08 శుక్రవారం








# రాపూరును తిరుపతిలో విలీనం వద్దు

- నెలరోజులుగా శాంతియుత నిరసనలు
- ఏకతాటిపై అన్నివర్గాల ప్రజలు గళమెత్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి
- ప్రభుత్వం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి
- ప్రజల ఆందోళనకు చెన్ను కుటుంబ సభ్యులు మద్దతు ప్రశంసనీయం
- జేసీకి రాపూరు ప్రజల సంపూర్ణ మద్దతు
- ప్రభుత్వ నిర్ణయం అనుకూలం కాకపోతే.. భవిష్యత్తు ప్రణాళికపై చర్చ




**రాపూరు, మేజర్‌న్యూస్ :**

తాజాగా రాపూరు మండలాన్ని నూతనంగా తిరుపతి జిల్లాలో విలీనం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, జారీ చేసిన ప్రకటన నిర్ణయాన్ని మండల యావత్ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. తెలుగు ప్రజలందరూ ఒకే గొడుగు కింద ఉండేందుకు ఆనాడు అమరదేవి శ్రీపొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగాన్నికి రాపూరు మండల ప్రజానీకం యావత్తు విలువ ఇచ్చి తమ మండలాన్ని నెల్లూరు జిల్లాలోని ఆయనకు గుర్తుగా ఉంచాలని ప్రభుత్వానికి తీవ్ర నిరసన ద్వారా తెలియజేస్తుంది. వద్దు వద్దు తిరుపతి - ముద్దు ముద్దు నెల్లూరు అనే నినాదాన్ని ముందుకు తీసుకొని రాపూరు మండలంలోని అన్ని వర్గాల ప్రజలందరూ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి తమ మండలాన్ని వేరే జిల్లాలో కొత్తగా కలపొద్దు అంటూ.. తీవ్ర ఆందోళన కార్యక్రమాలతో పాటుగా నిరసన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తున్నారు. గతనెల రోజులుగా జేఏసీ ద్వారా తమ నిరసనను, వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేస్తూ జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు, కలెక్టర్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యే, జిల్లా అధికార, ప్రతిపక్ష పార్టీల అధ్యక్షులు, అధికార, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎన్డీసీసీబీ చైర్మన్, అన్నిరాజకీయ పార్టీల నాయకులు తదితరులను రాపూరు మండలంలోని ఉద్యోగ ఉపాధ్యాయ, నిరుద్యోగులు, యువతీ యువకులు, కర్షకులు, కార్మికులు, వివిధ ప్రజా సంఘాలను, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థినీ విద్యార్థులు ఇలా అన్నీ వర్గాలు కలసి తమ నిరసనను ప్రభుత్వం గట్టిగా వినిపించారు. అధికార పార్టీ చెందిన నాయకులు జేఏసీ చేస్తున్న సేవ్ రాపూరు - వద్దు వద్దు తిరుపతి - ముద్దు ముద్దు నెల్లూరు అనే నినాదానికి -మిగతా 2లో

### భారత రాజకీయాల్లో అజరామరుడు అటల్ బిహారీ వాజ్‌పేయి

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**



మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గురువారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. దివంగత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా, భారత ప్రజాస్వామ్యానికి మార్గదర్శకుడు, విలువల రాజకీయాలకు ప్రతీక అని కొనియాడారు. భిన్న భావజాలాల మధ్య సమన్వయం సాధిస్తూ, విపక్షాలను గౌరవించే రాజకీయ సంస్కృతిని దేశానికి అలవాటు చేసిన గొప్ప నేత వాజ్‌పేయి అని -మిగతా 2లో

### ఇరిగేషన్ అవినీతిపై విచారణ జరపాల్సిందే !

**మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి డిమాండ్**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



సర్వేపల్లిలో ఇరిగేషన్ పనులలో జరిగిన అవినీతిపై, కూటమి ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే విచారణ జరపాల్సిందేనని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలం కేంద్రంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాలలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామాలలో సాగునీరు, తాగునీటి వసతి, సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్లు లాంటి ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించామన్నారు. తన అవినీతి బయటపడుతుందని దొంగే.. దొంగ అన్నట్లుగా సోమిరెడ్డి వ్యవహార శైలి ఉందన్నారు. సోమిరెడ్డి బతుకంతా అవినీతిమయమని అందరికీ తెలిసిందేనన్నారు. గ్రామాలలో -మిగతా 2లో

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరులోని సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రల్ బిషప్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. బిషప్ ప్రకాశం క్రీస్తు సందేశాన్ని వివరించారు. క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్, విశ్వవ్యాప్తమైన పండుగ అని, ఇది శాంతికి, సద్భావనకు ప్రతీక అన్నారు. ఈ క్రిస్మస్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారాయణ దంపతులు



## క్రిస్మస్ శాంతికి సద్భవనకు ప్రతీక :

### పొంగూరు రమాదేవి

క్రిస్మస్ అనేది విశ్వవ్యాప్తమైన పండుగ అని ఇది శాంతికి, సద్భావనకు ప్రతీక అని ఈ పర్వదినం ప్రజలందరి మనసుల్లో ప్రేమను, కరుణను పెంపొందించి.. సమాజంలో ఐకమత్యం తో ముందుకు వెళ్లాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగ పర్వదినాన డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవికి స్వాగతం పలికారు. అంతకముందు 13వ డివిజన్ యాలమవారి దిన్నెలోని పలు చర్చిలో కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. అనంతరం సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రాల్ బిషప్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన సంప్రం (తేరు మహోత్సవంలో) ఆమె పాల్గొన్నారు. అనంతరం సెంట్ మేరీస్ సిస్టర్స్ హెూమ్‌ని సందర్శించి, అనంతరం ఆర్చిరోడ్డులోని ఓపెన్ బైబిల్ రీడింగ్ రూమును ప్రారంభించారు. డివిజన్‌లోని మహిళా కార్యకర్తలు కుటుంబ సభ్యుల నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. మనం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గడిపే సమయం చాలా విలువైనదని, ఈ అనుబంధాలను మనం మరింత బలపరుచుకోవాలి, అలాగే, గత సంవత్సరంలో జరిగిన మంచిని గుర్తుకు తెచ్చుకుంటూ, భవిష్యత్తుపై ఆశాభావంతో ముందుకు వెళ్లి.. శాంతి, సంతోషాలతో నిండిన క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును తీసుకురావాలని రమాదేవి ఆకాంక్షించారు.

కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, ఇన్‌చార్జ్ 51వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ కుమారమంగళం, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## రాపూరును తిరుపతిలో విలీనం వద్దు !

*(మొదటి పేజీ తరువాయి)*

తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడం తోపాటు దీక్ష శిబిరంలో పాల్గొని ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడం హర్షిణీయమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గురువారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ్ రాపూర్ ఆందోళన నిరసన కార్యక్రమానికి అధికార పార్టీ చెందిన పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షులు తిరుపాల్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి నల్లవడ్ల వెంకటరమణారెడ్డి అధికార పార్టీ నాయకులు, భవనిర్మాణ కార్మికులు, పలువురు జర్నలిస్టులు, మహిళలు, పట్టణ ప్రముఖులు యువకులు నిరసన వేదిక వద్దకు తరలివచ్చి వారివారి సంపూర్ణ మద్దత్తును తెలియజేస్తూ తమ నిరసనను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. గత నెల రోజులుగా రాపూరు మండలం ప్రజలు చేస్తున్న శాంతియుత నిసన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచిచూడాలి. స్థానిక ప్రజల మనోభావాలను అభ్యంతరాలను నిరసనను పరిగణలోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకుండా రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలో కాకుండా తిరుపతి జిల్లాలో కలిపితే తదుపరి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించే పనిలో రాపూరు మండల ప్రజలు ప్రయత్నాలను ఇప్పటికే మొదలుపెట్టారు. ఆందోళన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత తీవ్రంగా చేయాలన్న ఆలోచనలో మండల ప్రజానీకం రాష్ట్ర ప్రభుత్వానికి సూచనప్రాయంగా తెలియజేస్తుంది.




## భారత రాజకీయాల్లో అజరామరుడు

### అటల్ బిహారీ వాజ్‌పేయి

*(మొదటి పేజీ తరువాయి)*

మంత్రి పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా దేశ ప్రయోజనాలే పరమావధిగా ఆయన రాజకీయ ప్రస్థానం సాగిందన్నారు. ప్రధానిగా దేశాన్ని నడిపిన కాలంలో పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా భారత గౌరవాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ధీరుడు అని.. అలాగే గ్రామీణ రహదారుల అభివృద్ధికి స్వర్ణచతుర్భుజ ప్రాజెక్టుతో దేశ అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు, శాంతి, సమరసతలతో కూడిన విదేశాంగ విధానానికి పునాది వేసిన మహానాయకుడుగా వాజ్‌పేయి చిరస్మరణీయులని మంత్రి ఆనం తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి రాజకీయ జీవితం యువతకు ఒక ప్రేరణ, ప్రజాప్రతినిధులకు ఒక మార్గదర్శకం అని పేర్కొన్నారు. దేశం, సమాజం, ప్రజాస్వామ్యం కోసం ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

# ఇరిగేషన్ అవినీతిపై విచారణ జరపాల్సిందే !

సోమిరెడ్డి రైతులను అడ్డుపెట్టుకొని చేసిన అవినీతి తెలిస్తే, గ్రామాలలో రానివ్వకుండా రైతులు తరిమికొడతారన్నారు. సోమిరెడ్డి గతంలో నీరు చెట్టు పథకంలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్న పంథాను నేటికి కొనసాగిస్తున్నాడన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పనులు చేయలేదని తానే రైతులకు నీళ్లు అందిస్తున్నానని సోమిరెడ్డి మీడియా ముందు మాట్లాడుతున్నాడని, సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన ఇరిగేషన్ పనులపైన, 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చేసిన పనుల మీద సిబిఐ విచారణకు సిద్ధపడాలన్నారు. మొంథా తుఫానులో దెబ్బతిన్న కాలువల చెరువుల మరమ్మత్తులకు జిల్లాలోని 11 నియోజకవర్గాలకు 97 కోట్లలో సర్వేపల్లి నియోజకవర్గానికి 17 కోట్ల రూపాయలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 316 ఇరిగేషన్ పనులు ఎక్కడ చేశారో సోమిరెడ్డి రైతులకు చూపాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన పనులకు కూటమి ప్రభుత్వంలో వివిధ పద్ధులలో సోమిరెడ్డి బిల్లులు చేసుకుంటున్నాడని, పులికొల్లు స్పిల్ వే వద్ద 100 క్యూసెక్కుల డిస్చార్జ్ కెపాసిటీ లేని కాలువను చూపించి, కోట్లు దోచుకోవడానికి సోమిరెడ్డి స్కెచ్ వేశాడన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుల గురించి ఆలోచన చేసి, కాలువ పనులు చేసి, రైతులకు సాఫీగా సాగునీరు అందించామన్నారు. రైతులకు సమృద్ధిగా యూరియా, సాగునీరు అందించడంతో పాటు, గిట్టుబాటు ధర కల్పించి, నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందించి ఆదుకున్నామన్నారు. సోమిరెడ్డి మాత్రం రైతుల పేరిట దొంగ బిల్లులు చేసుకుని దోచుకుంటున్నాడని, సోమిరెడ్డికి సిగ్గు, ఎగ్గు ఉంటే సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సోమిరెడ్డి చేసిన ఇరిగేషన్ పనులపై రైతుల సమక్షంలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. సోమిరెడ్డి ప్రతి గ్రామంలో రైతులను అడ్డుపెట్టుకొని దోచుకున్న తీరును త్వరలోనే బహిర్గతం చేస్తామన్నారు. సోమిరెడ్డి చేసిన అవినీతి వివరాలను సమా చార హక్కు చట్టం ద్వారా అధికారుల నుండి సేకరి స్తున్నామని, సోమిరెడ్డి అధి కారులకు సమాచారం ఇవ్వకుండా తప్పించుకు నేందుకు సలహాలు ఇస్తున్నాడన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు అన్ని రకాలుగా నష్టపోయారని, గత సీజన్‌లో మిగిలిపోయిన విత్తనాలను రైతులకు 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాలం చెల్లిన విత్తనాలు చల్లడంతో, మొలకెత్తడం ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వంలో రైతులకు ఏ పంటకు గిట్టుబాటు ధర కానీ, కనీస మద్దతు ధర అందడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలమైందని, సోమిరెడ్డి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాజకీ యంగా ఎదుర్కోలేక ప్రశ్నించే వారిపై పోలీసులను ఉపయోగించి కేసులు పెట్టిస్తు న్నాడన్నారు. కేసుల సంప్రదాయాన్ని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తే తెలుగుదేశం నాయకులతో జైళ్లు నిండిపోతాయని సోమిరెడ్డి తెలుసుకోవాలన్నారు. సోమిరెడ్డి లాగా వరదలను అడ్డుపెట్టుకొని, రైతులను ఆదాయ వనరుగా చేసుకొని దోచుకునే పరిస్థితి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉండదన్నారు. సోమిరెడ్డి తన మాటకు కట్టుబడి షట్టర్ పనులపైన అయినా సిబిఐ విచారణకు జరిపించాలని, లేదా రైతుల సమక్షంలో రైతులను అడ్డుపెట్టుకొని దోపిడీ చేయలేదని ప్రమాణానికి సిద్ధమా.. అని సవాలు విసురుతున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సోమిరెడ్డితో పాటు, వంత పాడిన అధికారులు ఎంత మంది జైలుకు పోతారో ప్రజలే చూస్తారన్నారు. రైతులకు అవసరమైన యూరియా అందించడంతో పాటు, సోమిరెడ్డి లాంటి అవినీతి పరులపై కూడా అలుపెరుగని పోరాటం చేస్తామని కాకాణి తెలిపారు.



# స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరంలోని వెంగళరావు నగర్ పార్క్ సెంటర్లో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసు నాయుడు, ఎంఎస్ఎంఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు స్వర్ణ వెంకయ్య మాట్లాడుతూ తమ పెద్దాయన మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అందించిన ప్రోత్సాహంతో గత 30 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు దీవెనలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించాలన్నారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమంతో పాటు వస్త్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బల్లి వెంకయ్య, వైసీపీ



సీనియర్ నేత హరిబాబు యాదవ్, స్వర్ణ జీవన ప్రసాద్, కొండేటి నరసింహారావు, వైసిపి నేత వైవిరెడ్డి, నాని, తదితరులు హాజరయ్యారు.

# నెల్లూరు అమ్మమ్మ కిచెన్ ప్రారంభం



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు ఎంజి మాల్‌లో అమ్మమ్మ కిచెన్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎంజి మాల్ చైర్మన్ గంగాధర్, ఎండి గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రజలకు మంచి ఆహార రుచులను అందించేందుకు అమ్మమ్మ కిచెన్ ను ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు. అమ్మమ్మ కిచెన్ విజయవంతమై మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంజి మాల్ అధినేతలు గంగాధర్, మాట్లాడుతూ.. అమ్మమ్మ కిచెన్లో సాంప్రదాయ వంటకాలకు పెద్దపేట వేసి నేటి తరం యువతకు అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు. తాము యుఎస్‌లో బ్రాండ్‌ను చూసి అమ్మమ్మ రెస్టారెంట్ అధినేత కేదార్ కు సూచించామని, రెండు నెలల్లో దానిపై పూర్తిస్థాయిలో స్టడీ చేసి ఈ రెస్టారెంట్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు. కేవలం ఒకటి రెండు నిమిషాలలోనే ఆర్డర్ చేసిన ఫుడ్ ను అందించడం అమ్మమ్మ కిచెన్ ప్రత్యేకత అన్నారు. అమ్మమ్మ కిచెన్ అధినేత కేదార్ మాట్లాడుతూ.. తమ వద్ద వెజ్ నాన్ వెజ్‌కు సంబంధించి అనేక రకాల ఆహార అందుబాటులోనికి తీసుకొని వచ్చామని ప్రతి ఒక్కరు అమ్మమ్మకి కిచెన్ ను సందర్శించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేజు డెవలపర్స్ అధినేత తోట శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# కృష్ణపట్నం భూముల ఆక్రమణపై ఫిర్యాదు

**కరణాల వీధి కుటుంబాలు**



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : బకింగ్ హామ్ కెనాల్- బంగాళాఖాతం భూభాగం మధ్య కృష్ణపట్నం గ్రామానికి చెందిన కరణాల వీధి పరిధిలోని సాగు భూములను ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంతమంది ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం కరణాల వీధి కుటుంబాలు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వద్ద మొరపెట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెలిబుచ్చారు. చాలాకాలంగా తమ కుటుంబాలు ఈ భూములను నమ్ముకొని జీవనం సాగిస్తున్నాయని తెలియపరిచారు. తమకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. తప్పని సరిగా అధికారులతో చర్చించి విషయం తెలుసుకొని న్యాయం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బీహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలు



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఘటిస్తూ వాజ్ పాయ్‌ని గుర్తు చేసుకుంటూ వారు చేసిన సంస్కరణలు, అభివృద్ధి వలన మన దేశం అన్ని రంగాల్లో ముందంజ వేసిందని ముఖ్యంగా దేశం మొత్తం మీద జాతీయ రహదారులను నిర్మించడం అట్టడుగు వర్గ ప్రజలకు ఆహారాన్ని, పేదలకు పక్కా గృహాలు అందించారని తెలియచేశారు. తదుపరి హరినాధపురం జంక్షన్‌లో గల అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి పూలమాలవేసి వారి జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : గురువారం బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బలిజ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, నెల్లూరు డెల్టా హాస్పెటల్ ఎండి డాక్టర్ పోకల రవి నిర్వహించే బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించే కార్యక్రమానికి ఆహ్వానించుటకై ఆత్మకూరులోని రవితేజ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ అధ్యక్షతన బలిజ సంఘీభావ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కమతం సుబ్బారావు, ట్రెజరర్ పామూరు మధుసూదనరావు, ఎలక్ట్రికల్ విజలెన్స్ డిఈ సుధాకర్, రిటైర్డ్ ఎంపీడీవో పసుపులేటి రమేష్ మోహన్ బాబు, బలిజ సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. వారందరికీ పేరుపేరు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బొర్రాకు సన్మానం



అనంతసాగరం, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా బొర్రా బాబును నియమిస్తూ బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం మండల కేంద్రమైన అనంతసాగరంలోని పాత్రికేయులు ఎం.కృష్ణ, పి.పెంచలయ్య నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొర్రా బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొర్రా బాబును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బొర్రా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామని పాత్రికేయులు తెలిపారు.

## చిన్నమాచనూరులో మాజీ పీఎం జయంతి వేడుకలు



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : దేశానికి సుపరిపాలన అందించి, అసమాన దేశభక్తి, వినయపూర్వక నాయకత్వంతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా గురువారం మర్రిపాడు మండలంలోని చిన్నమాచనూరులో బీజేపీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించబడింది. ఈ సభ నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి సూచనల మేరకు, మర్రిపాడు మండల బీజేపీ అధ్యక్షుడు బోగాల మురళిరెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంధి మల్లికార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటమీ నాయకులు, బీజేపీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వాజ్‌పేయి ఆశయాలు, ఆయన చూపించిన సుపరిపాలన, దేశభక్తి భావాలు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకం. వాజ్‌పేయి గారి ఆలోచనలు, విలువలు సమాజానికి ఎల్లప్పుడూ ప్రేరణ అని పేర్కొన్నారు.

## సాగరంలో మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి



అనంతసాగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన అనంతసాగరంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని వాజ్ పాయ్ 101వ జయంతి మండల బీజేపీ అధ్యక్షులు వల్లూరు రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. మాజీ ప్రధాని చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ యువనేత మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు మెట్టుకూరు జనార్దన్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మస్తాన్‌రెడ్డి ఉత్తరక్రియల్లో మంత్రి ఆనం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మండలం రావులకొల్లులో తెలుగుదేశం నాయకుడు మాజీ సర్పంచ్ రామిరెడ్డి మోహన్‌రెడ్డి తండ్రి, ప్రస్తుత సర్పంచ్ రామిరెడ్డి ఉషారాణి మామయ్య రామిరెడ్డి పెద్ద మస్తాన్‌రెడ్డి ఉత్తరక్రియలు గురువారం జరుగగా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. మస్తాన్‌రెడ్డి చిత్రపటానికి మంత్రి ఆనం పూలమాల వేసి నివాళులర్పించారు. మోహన్‌రెడ్డిని, ఆయన కుటుంబసభ్యులను రామనారాయణరెడ్డి పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల భవిష్యత్తుకు అండగా ఉంటాం

**● ఇల్లుమంజూరు, విద్యకు భరోసా ● పార్టీ తరపున ఇన్సూరెన్స్ : మంత్రి ఆనం**





ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు ఆడబిడ్డలకు అండగా ఉంటామని, వారి విద్యకు పూర్తిభరోసాగా నిలుస్తామని, ప్రభుత్వంతరపున ఇంటిని మంజూరు చేస్తామని, తెలుగుదేశం తరపున భీమా మొత్తం అందిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళకు చెందిన చెవుల మాధవ-మనోజ దంపతులు మృతిచెందారు. వారి కుమార్తెలు మనస్విని, లక్ష్మితేజస్వినిలు అనాధలుగా మిగిలారు. గురువారం దేవాదాయశాఖా మంత్రి రామనారాయణరెడ్డి బోయలచిరువెళ్ళలో ఆ ఇద్దరు బిడ్డలను పరామర్శించారు. తెలుగుదేశంకు చెందిన చెవుల మాధవ-మనోజ దంపతుల చిత్రపటాలకు మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆబిడ్డలను మంత్రి ఓదార్చి తల్లిదండ్రులు లేని లోటు తీర్చేలేదని, ఈదుర్ఘటన తన మనసును కలిచివేసిందన్నారు. ఈ ఇద్దరు ఆడబిడ్డల భవిష్యత్తుకు తాను అండగా నిలుస్తానని, మనస్విని(ఇంటర్), తేజస్విని (9వతరగతి)ల విద్యకు పూర్తిభరోసాగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. వారికున్న 3ఎకరాల భూములకు రెవిన్యూ సమస్యలు తొలగించి ఇద్దరికి చెరిసగంగా పట్టాలు తయారుచేయించి ఇవ్వాలని మంత్రి స్థానిక తహశిల్దారును ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా వారికి పక్కాగృహం మంజూరు చేస్తామని, తెలుగుదేశం తరపున భీమానగదును అందజేస్తామని ఆనం పేర్కొన్నారు. ఈ సంఘటనగురించి ముఖ్యమంత్రి చంరదబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి మరింత ఆర్థికసాయమందించేలా చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆ బిడ్డలకు ఎలాంటి కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని, ఆదుకుంటానని మంత్రి రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, సీనియర్ టీడీపీ నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి మైనారిటీ నాయకుడు షేక్ హుస్సేన్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనయ్య మృతి తీరనిలోటు : మంత్రి ఆనం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు, తెలుగుదేశం నాయకుడు నలిశెట్టి శ్రీనయ్య మృతిపట్ల రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శ్రీనయ్య ఆకస్మిక మృతి తీరని లోటుగా ఆనం పేర్కొన్నారు. ఇటీవల శ్రీనయ్య గుండెపోటుకు గురై మృతిచెందిన విషయం విధితమే. గురువారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీనయ్య ఇంటికివచ్చిన మంత్రి ఆనం ఆ కుటుంబాన్ని ఓదార్చి వారిని పరామర్శించారు. శ్రీనయ్య మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నసమయంలో జెండామోసి పార్టీ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన నిజమైన సేవకుడు శ్రీనయ్య అని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, తమ కుటుంబానికి ఎంతో నమ్మకస్థుడుగా ఆత్మీయుడుగా మెలిగిన వ్యక్తిని కోల్పోవడం ఎంతో లోటు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని, ఆయన మృతికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతున్నానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యాదర్శి తోడేటి వెంకటయ్య,జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్య యాదవ్, కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, గౌస్‌బాషా, మొలబంటి రాజశేఖర్,టిడిపి నాయకుడు కొప్పోలు చిన్నపురెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలను పరామర్శించిన మంత్రి ఆనం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డిని, ఆయన కుటుంబసభ్యులను గురువారం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. ఇటీవల చంద్రారెడ్డి తల్లి లక్ష్మమ్మ మృతిచెందిన విషయం విధితమే. మంత్రి గురువారం పట్టణంలోని నాగేంద్రపురంలో తుమ్మల ఇంటికెళ్ళి వారిని పరామర్శించారు. లక్ష్మమ్మ మృతికి కారణాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన మంత్రి ఆనం చంద్రారెడ్డికి, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యాదర్శి తోడేటి వెంకటయ్య,జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, గౌస్‌బాషా, మొలబంటి రాజశేఖర్,టిడిపి నాయకుడు కొప్పోలు చిన్నపురెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్‌కు ఘననివాళులర్పించిన బీజేపీ



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : భారత మాజీ ప్రధానమంత్రి ,భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్‌కు ఆత్మకూరులో బిజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మున్సిపల్ బస్టాండువద్ద పట్టణ బిజెపి అధ్యక్షుడు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో అటల్‌జీ శతజయంతి ఉత్సవాల్లో బాగంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాజ్‌పేయ్ చిత్ర పటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అటల్‌జీ ఆశయాలు, సిద్ధాంతాలు, దేశభక్తి, పాలనాదక్షత, దేశసమగ్రత, ప్రజాస్వామ్య విలువలు తదితరాలను వారు వివరించారు. అందరూ అటల్‌జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని, దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మెన్ సీనియర్ బిజెపి నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శి కరటంపాటి సుధాకర్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో రెడ్డిగారివిందు హెూటల్ ప్రారంభం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు పట్టణ బైపాస్‌రోడ్డువద్ద శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం సమీపంలో రెడ్డిగారివిందు హెూటల్‌ను గురువారం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ హెూటల్ వ్యాపారవేత్త, నెల్లూరు అమరావతి హెూటల్ యజమాని జి.కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ హెూటల్‌ను ఎం.జగన్మోహన్‌రెడ్డి, ఏ.ప్రద్యుమ్నారెడ్డిల యాజమాన్యంలో ఏర్పాటు చేశారు. కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, బిజెపి సీనియర్ నాయకుడు కుటుముల సుధాకర్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ప్రజలకు మంచి రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని వారు నిర్వాహకులకు సూచించారు. హెూటల్ ద్వారా ప్రజలకు మంచి సేవలందించగలరన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## మస్తాన్‌రెడ్డి ఉత్తరక్రియల్లో కన్నబాబు



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మండలం రావులకొల్లులో తెలుగు దేశం నాయకుడు మాజీ సర్పంచ్ రామిరెడ్డి మోహన్‌రెడ్డి తండ్రి, ప్రస్థుత సర్పంచ్ రామిరెడ్డి ఉషారాణి మామయ్య రామిరెడ్డి పెద్ద మస్తాన్‌రెడ్డి ఉత్తరక్రియలు గురువారం జరుగగా రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు పాల్గొన్నారు. మస్తాన్‌రెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. మోహన్‌రెడ్డిని, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, తెలుగుదేశం నాయకుడు మంతు వెంకటేశ్వర్లురెడ్డి, గురుకుల పాఠశాల చైర్మెన్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పలరాజు పై బనాయించిన పీడీ యాక్ట్‌ను వెంటనే ఎత్తివేయాలి

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : అనకాపల్లి సిపిఎం జిల్లా నేత ప్రజా ఉద్యమ నాయకులు కామ్రేడ్ అప్పలరాజుపై అక్రమంగా పీడీ యాక్ట్ బనాయించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి విఆర్‌సి సెంటర్ వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్రమంగా బనాయించిన ఎత్తివేయాలని, బేషరతుగా అప్పలరాజును వెంటనే విడుదల చేయాలని, కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై గొంతే ఎత్తి ఉద్యమాలు నిర్వహించే ప్రజా ఉద్యమకారులపై పిడి యాక్టును ప్రయోగించడం మొట్టమొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. అనకాపల్లిలో గిరిజనుల




పక్షాన రైతులు వ్యవసాయ కార్మికుల పక్షాన నిలబడి కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న కామ్రేడ్ అప్పలరాజుపై అక్రమంగా పిడి యాక్ట్‌ను బనాయించారని అన్నారు. ప్రశ్నించే గొంతుకులను అనగదొక్కాలని ప్రయత్నిస్తే వేయి గొంతుకలై లేస్తాయని ఇది చరిత్ర చెప్పిన సత్యం అని కూటమి ప్రభుత్వానికి వారు హితవు పలికారు. గంజాయి మూకల చేతిలో అత్యంత కిరాతకంగా హత్యకు గురైన ప్రజా ఉద్యమకారుడు కామ్రేడ్ పెంచలయ్య హత్యపై నేటికీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హెూం మంత్రి నోరు మెదపకపోవడం పరిస్థితికి నిదర్శనమని అన్నారు. తక్షణమే అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్‌ను ఎత్తివేయాలని బేషరతుగా జైలు నుండి ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.

# అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని నిర్వహించిన జనసేన పార్టీ




నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినం సందర్భంగా నెల్లూరు జిల్లాలోని సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పాయి విగ్రహానికి జనసేన పార్టీ నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్పేయి నిస్వార్థ రాజకీయ నాయకుడని, ప్రధానిగా ఉన్న కాలంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా దేశ సేవ చేసిన మహానుభావుడిగా ఆయన చిరస్మరణీయుడని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి వంటి గొప్ప మేధావి, సంఘ సంస్కర్తను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అనిలి ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన స్ఫూర్తిని నేటి యువతకు మార్గదర్శకంగా నిలిపే విధంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్, మార్కెట్ సురేష్ (ఏఎంసీ) డైరెక్టర్, నక్కల శివకృష్ణ, పవన్ యాదవ్, పేనేటి శ్రీకాంత్, గుత్తి శ్రీకాంత్, పప్పు సాయి కృష్ణ, చంటి, మహేష్, హరిబాబు, వర్షన్, ప్రశాంత్, శరత్ (అడ్వకేట్), హర్ష తదితరులు భాగస్వాములయ్యారు.

# శాంతి ప్రేమ సందేశంతో క్రిస్మస్ వేడుకలు

## భక్తులను ఆశీర్వదించిన బిషప్ అంటోని దాస్

తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని కామాక్షి నగర్ పరిధిలో ఉన్న అవర్ లేడీ ఆఫ్ ఫాతిమా మాత చర్చి, కోడూరు బీచ్ లోని ఫాతిమా మాత పుణ్యక్షేత్రం సహా పరిసర గ్రామాల చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కరుణామయుడు, శాంతి దూత యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో పరవశించింది. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, సాయంత్రం గూడూరు హరిజనవాడ నుంచి చర్చి వరకు యేసుక్రీస్తు జన్మను ప్రతిబింబించే సప్పరంతో భక్తులు ఊరేగింపుగా పాల్గొన్నారు. ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ గ్రామ వీధుల గుండా సాగిన ఊరేగింపు గ్రామమంతా భక్తి వాతావరణాన్ని నింపింది. చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు బిషప్ అంటోని దాస్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా



ఆయన క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ, ప్రేమ, క్షమ, సేవ, ఐక్యత వంటి క్రైస్తవ జీవన విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పడమే యేసుక్రీస్తు బోధనల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు యేసుక్రీస్తు జననాన్ని ప్రతిబింబించే గీతాలు, నృత్యాలు ప్రదర్శించగా, బిషప్ వాటిని ఆసక్తిగా వీక్షించి చిన్నారులను అభినందించారు. భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేడుకల్లో గ్రామంలోని క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రిస్మస్ సందర్భంగా గ్రామంలో శాంతి, ఆనందం, ఆధ్యాత్మిక ఉల్లాసం వెల్లివిరిసినట్లు స్థానికులు తెలిపారు.

# మూగజీవులంటే ఎంత ప్రాణమో ఆ కార్యదర్శికి



వింజమూరు, మేజర్‌న్యూస్ : మూగజీవుల పట్ల ఎంతో ప్రేమను రాగాలను కలిగి మానవతా విలువలను వెలువరించిన వింజమూరు డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ ఈఓ కె.రామారావు. వింజమూరులోని నడిమూరు నందు ఒక భవనంపై నుండి వానరం ఒకటి పడిపోగా తీవ్ర గాయాల పాలయ్యింది. సమీపంలో ఉన్న యువత దానిని కాపాడి పంచాయతీ కార్యాలయానికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఈఓ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. పూర్తి ఆరోగ్యాన్ని చేకూర్చారు. అక్కడ ఉన్నవారు ఈయనకు మూగజీవుల పట్ల ఎంత ప్రేమ ఉందోనని ఆయనను అభినందించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు అంబులెన్స్‌లో తరలించారు.

# రంగారావును పరామర్శించిన గూడా




వింజమూరు, మేజర్‌న్యూస్ : ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ జేపీ కన్వీనర్ కలిగిరి చైర్మన్ కదిరి వెంకట రంగారావును గూడా నర్సారెడ్డి స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు. రంగారావు ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకొని చికిత్స తీసుకుంటున్నాడు. ఆయనను గురువారం స్వయంగా ఆయన దగ్గరకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మనసు నందు ఆలోచనలు లేకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాస నాయుడు పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి నాయుడు కేఎస్ నాయుడు దాసరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా చీరల పంపిణీ




వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ నందు గల పరిశుద్ధాత్మ ప్రార్థనా మందిరంలో మహిళలకు చీరల పంపిణీ చేశారు. యేసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని పాస్టర్ ఏసుదాస్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సుమారు 50 మంది మహిళలకు ఈ చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభువైన యేసు క్రీస్తు ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని తెలిపారన్నారు. ఇతరులకు సహాయం చేయడం కనీస మానవతా ధర్మమని ఆయన సూచించారన్నారు. ఆయన మార్గంలో ఉన్న నడుస్తూ పేదవారైనా మహిళలు పండుగ సమయంలో సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఈ చిన్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి మండల ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాస్ నాయుడు వింజమూరు పట్టణ అధ్యక్షులు గురజాల గోపి నాయుడు కెఎస్ నాయుడు గంగపట్ల హజరత్ నవీన్ పెంచలరావు స్థానికులు తదితరులున్నారు.

## విద్యార్థులు గణితం లో పట్టు సాధించాలి : ఎమ్మెల్యే గురజాల జగన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నవయసు నుంచే గణితం పట్టు సాధించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. కొంగారెడ్డిపల్లి లోని కళ్యాణ మండపంలో జరిగిన "సిప్ అబాకస్ గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అబా కస్ ద్వారా మ్యాథమెటిక్స్ లో మెళకువలు నేర్చుకోవచ్చుని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఉద్భవ సాయి, వేహిత్,ప్రణతి,పునీత్ కృష్ణ, హార్దిక, కుసుమ, తేజశ్రీ,, దుర్గాసిద్ధార్థ్ చందన తదితరులకు అందచేసారు. ఈ కార్యక్రమానికి సిప్ అకాడమీ ఏ పి హెడ్ గోపాల్, అసోసియట్ హెడ్ జమీర్, రాజకీయ నాయకులు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.






## జడ శ్రావణ్ కుమార్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

**-జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** మాజీ జడ్జి,"జై భీమ్ భారత్" పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్ కుమార్ జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేట ప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు హెచ్చరించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ పవన్ కళ్యాణ్ గొప్పతనం,మానవత్వం,ఇచ్చిన మాటకు కట్టుబడే తత్వం తెలియక జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఇప్పటంలో జనసేన బహిరంగ సభకు రైతులు స్థలం ఇచ్చినందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి ఆ గ్రామంలో రోడ్డు వైండింగ్ పేరుతో ఇళ్లను కూల్చివేయడం జరిగింది అన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న తమ అధినేత అక్కడికి వెళ్లి తాము అధికారంలోకి రాగానే మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తాజాగా ఆ గ్రామానికి వెళ్లి 50 మంది రైతులకు పైగా 50 లక్షల




రూపాయల ఆర్థిక సాయం అందించారన్నారు. అందుల క్రికెట్ ప్లేయర్లకు మనిషికి లక్ష చొప్పున,కోచ్ కు రెండు లక్షలు ఇచ్చారన్నారు. అదేవిధంగా వికలాంగుల క్రికెట్ ప్లేయర్లకు 25 లక్షల రూపాయలు సహాయం,వైసీపీ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు వందలాది మందికి కుటుంబానికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణలో కూడా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆల యానికి అభివృద్ధి కోసం 38 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు హిమవంత్ రాయల్, రిటైర్డ్ పోలీసు అధికారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే అమర్

**వి.కోట మేజర్‌న్యూస్ :** మండలాలలోని పలువురు తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి గురువారం కలసి పరామర్శించారు. వి.కోట కస్తూరి నగరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పరంధామ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన్ను కలిసి పరామర్శించారు. మోర్నపల్లికి చెందిన టీడీపీ నాయకులు నరేష్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, వి.కోట నాయకులు రాంబాబు,రంగనాథ్,నాగరాజు, హరినాథ్,గుణ, గజేంద్ర,సతీష్,చందు,లక్ష్మన్ పాల్గొన్నారు.



## వెంకటగిరిలో దొంగతనం



**వెంకటగిరి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని తొలిమిట్టలో 24వ తేదీ దొంగతనం జరిగినట్లు సమాచారం. తొలిమిట్టలో కాపురం ఉంటున్న చీమల కృష్ణయ్య తీర్ధంపాడు గ్రామంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం తన కూతురిని కలవడానికి కుటుంబంతో కలిసి తిరుపతి వెళ్లారు. గురువారం మధ్యాహ్నం 4 గంటలకు తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపు తాళాలు పగలకొట్టి ఉన్నారు. కృష్ణయ్య వెంటనే వెంకటగిరి పోలీసులకీ సమాచారం ఇవ్వగ ఎస్సై ఏడుకొండలు సంఘటన స్దలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అయితే ఎంత నగదు,బంగారం పోయింది అనేది విచారణ లో తెలియాల్సి ఉంది. వెంకటగిరిలో వరుస దొంగతనాలతో ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఇకనైనా పోలీస్ వారు కట్టుదిట్టమైన గస్తి ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ ని కలిసిన దేవళంపేట వాసులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ మతుకుమిల్లి విజయ్ ని వెదురు కుప్పం మండలం దేవళం పేట వాసులు గురువారం కలిశారు. తిరుపతిలో అడ్వకేట్ ను కలిసి సన్మా నించారు. కార్యక్రమంలో సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాం డెంట్ గుణశేఖర్, వెంకటాద్రి నాయుడు, రవి రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, అజిత్ రెడ్డి లు పాల్గొన్నారు



## తొండమానడు ఆశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్. శ్రీకాళహస్తి మండలం సరళ తన మాతృమూర్తితో కలసి తొండమానడు వృద్ధాశ్రమంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వృద్ధులకు ఆరోగ్య జాగ్రత్తలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వైద్యరాలు సరళ అమ్మతో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ విశిష్ఠతను తెలిపారు . సువార్త అంటే మంచి మాట దేవుడు పంపిన మంచి సందేశాని నలుగురికి తెలియ చేసి నలుగురు ఆ దేవుణ్ణి చూపిన మంచి మార్గంలో కులమతాలకు అతీతంగా నడవాలని వైద్యురాలు సరళ తెలియ జేశారు. సదరు కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు కన్నప్ప రెడ్డి. శ్రీవారం సరళ.వరలక్ష్మీ .వైష్ణవి రెడ్డి.చంద్రమ్మ.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## నాగేటి తడి పుస్తకావిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూ సెనేట్ హాల్ వేధికగా ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు నాగోలు కృష్ణారెడ్డి రచించిన దీర్ఘ కవితా సంపుటి నాగేటి తడి పుస్తకాన్ని ఆవిష్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు ముఖ్యఅతిథులుగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సాహిత్యంతో సంబంధం లేకపోయినా ఒక్కసారి ఈ కవిత్వం చదివితే రైతు రూపం, కష్టాలు పూర్తిగా తెలుస్తాయని, తాను పుట్టి పెరిగిన ఉత్తరాంధ్ర రైతుల జీవితం లాగానే రాయలసీమ రైతుల దయనీయంగా కనిపిస్తోందని అన్నారు. రైతులు వర్షం కోసం, గిట్టుబాటు ధర కోసం పడుతున్న బాధలను రచయిత చక్కగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి, భూమన్, ఆచార్య మేడిపల్లి రవికుమార్, కృష్ణారెడ్డి, డాక్టర్ రాజశేఖర్, సంతోష్ కుమార్, కృష్ణ స్వామి, రచయితలు, మేధావులు పాల్గొన్నారు.



## ఇందిరానగర్ చర్చిలో పేద మహిళలకు చీరల పంపిణీ

**గుడిపాల మేజర్‌న్యూస్:** మండలంలోని ఇందిరానగర్ గ్రామంలోని చర్చిలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తుమ్మల లలిత ముఖ్య పాత్ర పోషించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద కుటుంబాలకు సహాయంగా ఈ చీరల పంపిణీ చేపట్టినట్లు ఆమె తెలిపారు. సమాజంలో సేవా భావనతో ముందుకు సాగుతూ, అవసరమైన వారికి అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తుమ్మల లలిత అన్నారు. తన తండ్రి తుమ్మల సాంబశివుడు జ్ఞాపకార్థం చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దళిత అన్నారు,ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తుమ్మల లలితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల లలిత భర్త రవి నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న లూధరన్ మిఖాయిల్ చర్చికి గురువారం విచ్చేశారు. ఆమెకు క్రైస్తవులు సాదరంగా ఆహ్వానించి శీలవాలతో సన్మానించారు. అనంతరం అనంతరం ఎమ్మెల్యే మాటలాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొంటున్న నియోజిక వర్గంలో ఉన్న క్రైస్తవలకు హృదయ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. లోక రక్ష్మకుడు జన్మించిన ఏసుక్రీస్తు మన అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అదే విదంగా లోక రక్షకుడు బోదించిన ప్రేమ, కరుణ, అనే మార్గదర్శకాలు మన సమాజంలో శాంతిని సోదర బావాన్ని పెంపొందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం క్రైస్తవులకు అండగా ఉంటుందని ఇందులో భాగంగా ప్రతి పాస్టర్ కి 5 వేలు గౌర వేతనం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బిషప్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన పండుగ రోజు చర్చకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. మాకు గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా మా చర్చ్ కాంపౌండ్ కూలిపోయిందని దీంతో చర్చ్ కి సంబందించిన కమ్యూ నీటి భవనం కొంత మేర నష్టం కూడ జరిగిందని అన్నారు. మేడమ్ మీరు మా విషయంలో స్పందించి మాకు కాంపౌండ్ వాల్ కి నిధులు మంజూరు చేశారు.



## టిడిపి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మైఖేల్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలుగుదేశం జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మైఖేల్‌ను తెలుగుదేశం రాష్ట్ర అధిష్టానం ప్రకటించింది.. ఈ సందర్భంగా గురువారం మాజీ జడ్పీటీసీ ప్రస్తుత జిల్లా ఉపాధ్య క్షుడు మైఖేల్...చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్ ను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మైఖేల్ మీడి యాతో మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పటికైనా న్యాయం జరుగుతుందనడానికి నిదర్శనమే తనకు ఉపాధ్యక్ష పదవి దక్కిందన్నా రు. ఈ పదవి తనకు అలంకారం కాదని భాధ్యత అని ఇక పార్టీ బలోపేతం కోసం నిత్యం కష్టపడుతానని ఆయన తెలిపారు. పలువురు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేంకుమార్, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెడ్ షీట్ల పంపిణీ



**పుంగనూరు మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాన్ బాల్ గణేష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల వద్ద బిచ్చగాళ్లకు 150 బెడ్ షీట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, సుధాకర్, భాస్కర్‌జెట్టి ,అనిల్‌కుమార్, వేణుగోపాల్, శరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాకపోకలు అడ్డుకున్న గ్రామస్తులు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** గ్రామం మీద నుండి రేయనక పగలనక విచ్చలవిడిగా పదుల సంఖ్యలో ఇసుక లోడ్డు తో వెళున్న భారీ లారీ రాకపోకలను మండలంలోని ముమ్మారెడ్డి గుంట గ్రామ ప్రజలు గురువారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కలవకూరు స్వర్ణముఖి ఏరు నుండి ఇసుక రవాణ భారీ లారీలతో గ్రామం మీదుగా వెళ్లడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భారీ లారీలు ఇసుక లోడ్డుతో వెళ్లడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుందని మండిపడ్డారు. అదేవిదంగా రోడ్డుపై వెళ్తున్న లారీలు మితిమీరిన వేగంతో వెళ్లడం వల్ల విద్యార్థులు,వృద్ధులు,గ్రామంలోని ప్రజలు తీవ్రమైన బయాందోళలను గురిఅవుతున్నారన్నారు. జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ఇప్పటికైనా స్పందించి రాకపోకలను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం



**నగరి మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో క్రీడా రంగానికి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. నగరి నియోజకవర్గం విజయ పురం మండలం మహారాజ పురం యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు, క్యాష్ ప్రైజ్ అందజేసిన ఎమ్మెల్యే.

## పన్నూరు నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్న మాజీ మంత్రి ఆర్కే రోజా



**నగరి మేజర్ న్యూస్:** విజయపురం మండలం పన్నూరు హరిజనవాడ గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు, సంబరాలలో మాజీ మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. విజయపురం మండలం పన్నూరు సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రిస్మస్ వేడుకల్లో, తన నివాసంలో కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్తులతో కలిసి మేరీ క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, క్రైస్తవ మైనారిటీలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 26వ జాతీయ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కు నలుగురు ఎంపిక



**పుంగనూరు మేజర్ న్యూస్:** జనవరి 5, 6, 7 తేదీలలో హైదరాబాదులో జరగబోయే 26వ జాతీయ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కు పుంగనూరు నుండి నలుగురు ఎంపికయ్యారు , వారిని గురువారం చిత్తూరు డిస్టిక్ మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం పట్టణంలోని గోకుల్ సర్కిల నందు గల ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమిక్ చైర్మన్ మన్సూర్, అయుబ్, మాస్టర్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసు కరుణామయుడు: ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఏసు కరుణామయుడని తనను హింసించిన వారిని సైతం క్షమించిన దయామయుడని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. గురువారం చిత్తూరు నగరం లోని 12వ వార్డు నరిగపల్లిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. స్థానిక చర్చిలో ఎమ్మెల్యే క్యాండిల్ వెలిగించి క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. స్థానిక మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రేమ, శాంతి, సోదర భావాలతో కూడిన క్రిస్మస్ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రవి, గోపి, స్థానిక పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## "పెవా"నూతన డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ..



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** "పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్"(పెవా) 2026 సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం స్థానిక తిరుచానూరు రోడ్డు,మామిడికాయల మార్కెట్ సమీపంలోని పద్మశాలి కళ్యాణ మండపం నందు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ పరంధామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ రఘునాథ్, తిరుమల తిరుపతి దేవస్థానం చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ అంది వెంకటేశ్వరరావు,తిరుపతి పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సేపూరి రామ్మోహన్ రావు హాజరయ్యి వారి చేతుల మీదుగా 2026 నూతన సంవత్సర డైరీ,అలాగే క్యాలెండర్లను ఆవిష్కరించారు.అనంతరం ప్రభుత్వం తాజాగా నియామకాలు చేసిన ఉపాధ్యాయులను,కానిస్టేబుల్ లను, అలాగే పదోన్నతి పొం దిన ఉద్యోగులను ఘనంగా సత్కరించి,నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆమంచి వెంకటసుబ్బయ్య,పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గంజి మాధవయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గండికోట వెంకటేశ్వర్లు, సందాల వాణి, ఓబుళపతి, ఏవీఎల్.నారాయణ, లక్ష్మీనారాయణ,గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల, ఈఓ టి బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు సౌకర్యార్థం ఏర్పాట్లును శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో టీ బాపిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు రోడ్లు విస్తరణ అత్యాధునిక ఫుట్‌పాత్ లు నిర్మాణం పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవస్థానం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం అభివృద్ధి కోసం ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. అభివృద్ధి చెందిన శ్రీకాళహస్తిని చూడాలన్నదే నా బలమైన సంకల్పం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా మార్పు చేసిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) 2025 చట్టం గురించి అవగాహన కల్పించడానికి నేడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి ఎంపిడిఓ బాలాజీ, ఏపీఓమురుగేషన్ తెలిపారు. ఈ గ్రామ సభలకు మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ అధికారులు సచివాలయ సిబ్బంది,అందరు ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, అధికారులు, అనధికారులు, రైతులు, ఉపాధి హామీ వేతనదారులు తప్పక హాజరుకావాలని వారు కోరారు.

## అటల్ బీహార్ వాజ్‌పేయ్ పాలన ప్రపంచానికే ఆదర్శం



**గూడూరు, మేజర్‌న్యూస్:** మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయ్ పరిపాలన దేశానికి ఆదర్శమని గూడూరు నగర బిజెపి అధ్యక్షులు కే దయాకర్ పేర్కొన్నారు. గురువారం బిజెపి కార్యాలయంలో బిజెపి అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో అటల్ బీహార్ వాజ్పేయి 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అటల్ బీహార్ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్పేయి విద్యార్థి దశనుండే రాజకీయాల వైపు మొగ్గు చూపి ప్రజా సేవ చేయాలనే తపన పడేవారున్నారు. ఆ క్రమంలోనే ఏబివిపి నాయకుడుగా బిజెవైఎం నాయకుడిగా అనంతరం భారతీయ జన సంఘ్‌ను స్థాపించి ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా నిలిచారన్నారు. ఆయన చేపట్టిన అనేక సంస్కరణలలో భాగంగా జాతీయ రహదారుల విస్తరణ, మరెన్నో సంస్కరణలను చేపట్టారున్నారు. ఆయన బాటలోనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని భారతీయ జనతా పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష? నాయుడు నగర పార్టీ ప్రధాన కార్యదర్శిలు బాలకృష్ణ గౌడ్, రవీంద్ర ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి నిరంజన్ ఓబీసీ మోర్చా నాయకులు కటికాల సురేష్, మహిళా మోర్చా నాయకులు బాలామణి, సీనియర్ బిజెపి నాయకులు తాటిపర్తి రమేష్ యువమోర్చా నాయకులు భార్గవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సేవా ప్రేమ విమోచనం విశ్వాసం ఏసుక్రీస్తు యొక్క మార్గం

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం,మేజర్ న్యూస్:** క్రిస్మస్ సందర్భంగా కుప్పం మున్సిపాలిటీ రాజీవ్ కాలనీ ఉండు ఫుల్ గోస్ ఫుల్ చర్చికి అతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హజురయ్యారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సేవా ప్రేమ విమోచనం విశ్వాసం ఏసుక్రీస్తు యొక్క మార్గమని అయినా ఇచ్చిన సందేశాన్ని అనుసరిస్తూ ఆయనతో నడుస్తున్న ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు ఏసుక్రీస్తు ఆశీర్వాదంతో వెళ్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రైస్తవ సోదర సోదరీమణుల పట్ల ఎప్పుడు ప్రేమ ఉంటాయని దానికి నిదర్శనం ఈనెల 24వ తేదీ నాడు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న పాస్టర్ల అకౌంట్లకి దాదాపు 50 కోట్లు వేసి వారికి ఒకరోజు ముందుగానే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ స్టీఫెన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి దైవ స్వరూపుడు ఏసుక్రీస్తు ఆశీర్వాదం ఎప్పుడు మెండుగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్కో చైర్మన్ వి.జీ.ప్రతాప్ కుమార్, కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు ముకేశ్, బిరుదులపల్లి సర్పంచ్ జె కే సంతోష్,సాముడి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణ ఎన్జీవోలో క్రిస్మస్ వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుచానూరు రోడ్డులోని నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రేరణ బృందం సాంటా క్లాజ్‌తో కలిసి రాస్, అభయ క్షేత్రం, నవజీవన్, మాతృస్య ఫౌండేషన్ ఎన్జీవోలు సందర్శించి పిల్లలు వృద్ధులతో కలిసి క్రిస్మస్ పండుగను ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు శిరీష, దివ్యవాణి మాట్లాడుతూ తాము ఎన్జీవోలలోని పిల్లలకు క్రిస్మస్ వేడుకలు ఎంతో ప్రత్యేకమైనవిన్నారు. సాంటా క్లాజ్‌ను చూడటానికి అతనితో ఆడటానికి వారు ఏడాది పొడవునా ఎదురుచూస్తున్నారు. క్రిస్మస్ వేడుకల్లో పిల్లలు, వృద్ధుల ముఖాల్లో కనిపించే చిరునవ్వులు ప్రేరణ బృందానికి ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిచింది. వారి ఆనందంలో తాము భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ బృందం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేదాంతపురంలోని మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.సంధ్య మహిళల ఆరోగ్య సాధికారత అంశాలపై ఆమె ప్రసంగించారు. ఉదయం సెషన్‌లో మహిళలలో ఏర్పడే రుతుక్రమ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.ముఖ్య వక్తలుగా డా.రచనా, గైనకాలజీ నిపుణురాలు డా.సరస్వతి పాల్గొని రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, ఇన్ఫెక్షన్ల నివారణ, అపోహల నివృత్తి వంటి అంశాలపై తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళల సందేహాలను నివృత్తి చేసుకున్నారు.మధ్యాహ్న సెషన్‌లో మహిళల శారీరక-మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు యోగా ఫిట్‌నెస్ నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ డా. డి.వి. సౌమ్య యోగా ఆసనాలు, ప్రాణాయామం ధ్యానం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను ప్రాయోగికంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో మొత్తం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుపాల్గొన్నారు. గ్రామ మహిళలు, విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతిని రైల్వే డివిజన్ గా ప్రకటించాలి..

**-దీనిపై 28న భారీ బైక్ ర్యాలీ**

**-బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి వెల్లడి**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్ :** తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ గత 30 సంవత్సరాలుగా తాము అధికారులను కోరుతున్నామని, అయినా ఇప్పటికీ ఆ కల సాకారం కాలేదని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పల గిరిధర కుమార్ వాపోయారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..డివిజన్ ఏర్పాటు పై నవంబర్ డిసెంబర్ మాసాల్లో స్థానిక ఎంపీలను ఎమ్మెల్యేలను కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఈ నెల మూడు నాలుగు తేదీలలో సాధన సమితి సభ్యులందరూ కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను, రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ లను కలసి వినతి పత్రాలను ఇచ్చామన్నారు.ఈ విషయమై ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ నుంచి బైక్,ఆటో ర్యాలీ ప్రారంభించి జ్యోతిరావు పూలే సర్కిల్ మీదుగా వెస్ట్ చర్చి నుంచి ఎంఆర్ పల్లి సర్కిల్,ఎయిర్ బైపాస్ రోడ్డు, అన్నమయ్య సర్కిల్ లక్ష్మీపురం సర్కిల్ రామానుజన్ సర్కిల్ ఎమ్మెస్ సుబ్బలక్ష్మి సర్కిల్ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఈస్ట్ పోలీస్ టు ఈస్ట్ రైల్వే స్టేషన్ వరకు నిర్వహించనున్నామన్నారు. ఈ ర్యాలీలో నగర ప్రజలు,యువత, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుతం స్థానికులకు 5000 మందికి టీటీడీ దర్శనాలను కల్పిస్తోంది. ఈ దర్శనాలను రోజుకు 1000 మంది చొప్పున 10 రోజులపాటు కల్పించాలని టిటిడి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా 30,31,1 తేదీలలో టోకన్లు లేకపోయినా స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించాలని స్థానికుల తరపున కోరారు.సమావేశంలో సాధన సమితి ప్రతినిధులు వేణుగోపాల్ రెడ్డి,వైయస్. బాబు,ఎస్.బుజ్జి బాబు నాయుడు, చింతకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా.. హిందూ సమ్మేళనం





నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ : ప్రపంచానికి అన్నీ విషయాల్లో మార్గ దర్శనం చేసింది భారత్ దేశమని ఆర్‌ఎస్‌ఎస్ బౌద్దిక్ ప్రముఖ్ అభిరామ్ తెలిపారు. అందరిని గౌరవించడమే సనాతన దర్మ లక్ష్యమని పేర్కొన్నారు. సర్వేజనా సుఖినోభావాంతు అందరూ క్షేమాన్ని భారతీయ సనాతన దర్మం కోరుకొంటుందన్నారు. అన్నీ మతాలు వారి గొప్ప తనాన్ని చెపుతాయని, కానీ సనాతన దర్మం అందరి క్షేమం గురించి చెపుతుందన్నారు. మతాలు పేరు మీద దేశాలు విడి పోయాయని దేశాల్లో, రాష్ట్రాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయన్నారు. హిందువులుకు ఉన్న ఏకైక దేశం భారత్ దేశ మని ఇక్కడ హిందూ దర్మం కోల్పోతే హిందువులకు తలదాచుకొనేం దుకు ఏ దేశం లేదన్నారు. కులాల పేరుతో, వర్గాల పేరుతో హిందూ సమాజం విడి పోకూడదన్నారు. శివాజీ, రాణా ప్రతాప్‌ల వీరత్వాన్ని నింపుకొని హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ప్రతి హిందువులు ఆలయాల సందర్శన చేయాలన్నారు. ఇతర ధర్మలను ఆచారించి హిందూ ధర్మాన్ని బలహీన పరచకూడదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు చంద్రదాస్ ను సజీవ దహనం చేసారన్నారు. హిందువుల శాతం తగ్గిపోతే ఇస్లాం తీవ్ర వాదం పెరుగుతుందన్నారు. భారత్‌లో ఇతర మతాలు గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇతర దేశాలు మతపరంగా ఏర్పడితే హిందూ దేశం మాత్రమే లౌకిక దేశం అయిందన్నారు. హిందూ సంఘటన ప్రస్తుతం ఎంతో అవసరం అన్నారు. దాని కోసమే ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడి పనిచేస్తోందన్నారు. వంద సంవత్సరాలు పూర్తిచేసుకొని శతజయంతి ఉత్సావాలు జరుపుకొంటూ హిందూ చైతన్యానికి పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవికా సమితికి చెందిన కమల, త్యాగరాజా స్వామి ఆలయ చైర్మన్ నాగదేవి ప్రసాద్, కృష్ణ రెడ్డి, బీజేపీ నాయకులు రామకృష్ణ, యాకసిరి ఫణిరాజు తదీతరులు పాల్గొన్నారు. ఈ హిందూ సమ్మేళనంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విజయదుర్గ కోలాట బృంద చేసిన కోలాటం అందరిని ఆకట్టుకొంది. చిన్నారుల ఆలపించిన దేశభక్తి గీతాలు అందరిని ఆకట్టుకొన్నాయి.

# క్రీడల్లో ప్రతిభ చూపితే అద్భుతమైన అవకాశాలు

## క్రీడల అభివృద్ధి అధికారి పాండురంగారావు



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో స్థానిక డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా సీనియర్ షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల కవాతు అనంతరం క్రీడాకారుల నృత్యాలు అతిథుల ప్రసంగాలతో అత్యంత వైభవంగా పోటీలు ప్రారంభమైయ్యాయి. 18 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లూరు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పాండురంగారావు హాజరయ్యారు. అనంతరం వారు క్రీడాకారుల గురించి మాట్లాడుతూ.. షూటింగ్ బాల్ క్రీడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకీ ఎంతో ముందుకు పోతుందని, ఆ క్రీడను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులని క్రీడా ప్రేమికులను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన కళాశాల అడ్మినిస్ట్రేటర్ అధికారి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ టీవీ రావు మాట్లాడుతూ.. మా కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు కూడా ఎంతో ప్రాముఖ్యత కల్పిస్తామని, తమ కళాశాలలో ప్రస్తుతం ఈ పోటీలు నిర్వహించాలన్న తాము ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి పరుశురాముడు, అసోసియేషన్ సభ్యులు కిరణ్ కుమార్, జై రావు, నాగరాజు, విజయ్ కుమార్, నరేష్ బాబు, వేణుగోపాల్, గణేష్, పోటీల నిర్వాహకులు మురళి, టెక్నికల్ డిపార్ట్మెంట్ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ పర్వదిన వేడుకలు



వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు మండలంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు చర్చిలలో పాస్టర్ల ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సంబంధించిన బోధనలు ప్రార్థనలు నిర్వహించారు. వింజమూరు బీసీ కాలనీలోని షియోన్ ప్రార్థన మందిరంలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ మేలింగి రత్నం చాకలి కొండ రోడ్డులోని ఫిలడెల్ఫియాచర్చి నందు పాస్టర్ ఎస్ దేవిడ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిపారు. అలాగే పరిశుద్ధాత్మ క్రైస్తవ ప్రార్థన మందిరం అశోక్ నగర్ నందు పాస్టర్ యోనా ఆధ్వర్యంలో స్థానిక జీబీ కేఆర్ ఎస్టీ కాలనీ యందు పాస్టర్ ప్రభు కుమార్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు సందేశం ఇస్తూ యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ప్రేమ అనురాగం ఆప్యాయతను పంచిపెట్టాడని కష్టాలలో ఉన్న వారికి నేనెప్పుడూ తోడుగా ఉంటానని తను కష్టాలు పడుతూ ప్రజల కష్టాలు తీరుస్తూ ఉంటాడన్నారు. అదేవిధంగా ప్రపంచ మానవాళి సుఖసంతోషాల కోసం తన బిడ్డలు ఎప్పుడూ పాపమున ఉండకూడదని వారి పాపాలను ప్రక్షాళన చేస్తూ సుఖవంతమైన మార్గంలో నడిచేందుకు ఆయన ఎల్లప్పుడూ చూస్తుండేవాడు అన్నారు. నీ రక్షకుడునై నేనున్నాను నన్ను శరణు వేయండి మిమ్మల్ని కాపాడుతానని తెలిపేవాడు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షులు గురజాల గోపి స్థానిక నేతలతో కలిసి పలుచర్చిలను సందర్శించి ప్రభువు సేవకులతో మమేకమై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్ల జీవిత సమస్యలను గమనించి క్రిస్టమస్ సందర్భంగా 5వేల రూపాయలను అందించారన్నారు. అదేవిధంగా సంవత్సరం మొత్తం 60వేల రూపాయలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరు కూడా పండుగ సమయంలో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన సొంత ఖర్చుతో ప్రతి చర్చికి మిఠాయిలు అందజేశారని, దాంతో ఈ పండుకొని ఎంతో ఆనందదాయకంగా జరుపుకోవాలని ఆయన తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏంఎస్ నాయుడు, కేఎస్ నాయుడు, సిహెచ్ వసంతరావు, భోజనపు ఆనందం, గంగ పట్ల హజరత్ శేషయ్య, పెంచలరావు, గూడా నవీన్, స్థానిక ప్రభువు సేవకులు ఉన్నారు.

# టీడీపీ జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన చల్లా



వింజమూరు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం బీసీ వర్గాల పట్ల అభిమానం ఉందని దానికి నిదర్శనంగా ప్రముఖ బీసీ నాయకుడు ఎమ్మెల్సీ అయినా బీద రవిచంద్రను నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పడానికి ఇది ఉదాహరణగా చూడవచ్చు అన్నారు. అంతే కాకుండా బీసీ వర్గంలో అనేక మందికి నామినేట్ పదవులు కూడా ఇచ్చారని తెలిపారు బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీకి నిర్విరామ కృషిచేసి పార్టీ విజయానికి కృషి చేశారన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని అప్పగించినందుకు ప్రభుత్వ అధినేతకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రవిచంద్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వంలో సమర్థవంతమైన కృషి జరగలేదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండపల్లి వెంకటేశ్వర నాయుడు గురజాల వెంకటరమణయ్య యారం కృష్ణయ్య చిలకల వెంకటరెడ్డి మహబూబ్ బాషా పెరుమాళ్ళు తిరుపతాచారి ఆరికొండ శ్రీనివాసులు ఎం.వెంకటేశ్వర్లు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# విశేష పుష్పాలంకరణ సేవలో శ్రీ రంగనాథుడు



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు గురువారం పగల్ పత్తు ఉత్సవములలో భాగంగా సాయంత్రం 6వ ఉత్సవం అయిన విశేష పుష్పాలంకరణ సేవలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారు కనివిందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయదాత 'కీ.శే.దుగ్గిశెట్టి సుబ్రహ్మణ్యంశెట్టి వారసులు డాక్టర్ ఎం.ప్రసన్న గుప్తా, శ్రీ దుర్గావరం, అమెరికా' వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది కార్యక్రమం నందు పాల్గొన్నారు.

# మర్రిపాడు టీడీపీ నేతలతో మంత్రి ఆనం



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : మర్రిపాడు మండల ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపి టీడీపీ నేతలతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి బీజవేముల వీరారెడ్డి 25వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని తిరుగు ప్రయాణంలో మర్రిపాడు టీడీపీ నాయకులు శాఖమూరి నారాయణ నివాసంలో టిడిపి నాయకులతో సమీక్షించారు. మర్రిపాడు మండల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహాయ సహకారాలు అందజేస్తాం అని తెలిపారు. మర్రిపాడు మండల అభివృద్ధిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో చర్చిస్తున్న ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ మండల కన్వీనర్ ఖమూరి నారాయణలతో చర్చించారు.